రేషన్‌షాప్‌లో బియ్యం నిల్వలు

రేషన్‌దుకాణంలో విచారణ చేపడుతున్న రెవెన్యూ అధికారులు

- గ్రామస్తుల ఫిర్యాదు మేరకు విచారణ

జడ్చర్ల టౌన్, మార్చి 12 : జడ్చర్ల మండలం నసుర్లా బాద్‌లోని ఓ రేషన్ దుకాణంలో ఉండాల్సిన స్టాక్‌కు మించి అక్రమంగా బియ్యం నిల్వ చేయడంపై రెవెన్యూ అధికారులు విచారణ చేపట్టారు. మండల పరిధిలోని 37వ రేషన్ షాపులో స్టాక్‌కు మించి రేషన్ బియ్యాన్ని నిల్వ చేసి అక్రమంగా అమ్మేం దుకు యత్నిస్తున్నారని ఆరోపిస్తూ బుధవారం గ్రామస్తులు సంబంధిత రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేశారు. ఇందుకు జడ్చర్ల డిప్యూటీ తాసీల్దార్ కిశోర్, ఎన్‌ఫోర్స్ మెంట్ డిప్యూటీ తాసీల్దార్ ఆదిత్యగౌడ్ సంబంధిత రేషన్ దుకాణానికి చేరుకొని విచారణ చేపట్టారు. రేషన్‌కార్డుల ఆధారంగా ఈనెల 116.68 క్వింటాళ్ల బియ్యం కేటాయించగా, కార్డుదారులకు పంపిణీ చేసిన అనంతరం మరికొందరి కోసం 6.35 క్వింటాళ్ల బియ్యం స్టాక్ ఉండాల్సి ఉండగా, 30.50 క్వింటాళ్లు బియ్యం ఉండటాన్ని అధికారులు గుర్తించారు. స్టాక్‌కు మించి అదనంగా 24.15 క్వింటాళ్ల బియ్యాన్ని రేషన్ బియ్యాన్ని నిల్వ చేసినం దుకు గానూ రేషన్‌డీలర్‌పై కేసు నమోదు చేసి పూర్తి నివేదికను జాయింట్ కలెక్టర్‌కు అందజేయనున్నట్లు ఎన్‌ఫోర్స్‌మెంట్ డీటీ ఆదిత్యగౌడ్ తెలిపారు. పప్పు, వంట నూనె,చక్కెర, తదితర కిరాణ సామగ్రిని విక్రయిస్తున్న విషయంపై జిల్లా అధికారులకు నివేదిక సమర్పిస్తామని తెలిపారు. ఇదిలా ఉండగా, సంబంధిత రేషన్ డీలర్ అధికార పార్టీకి అనుకూలంగా ఉండటంతో ఈ ఘటనపై నామమాత్రంగా విచారణ చేసేలా నేతలు అధికారులపై ఒత్తిడి తీసు కొచ్చినట్లు ఆరోపణలున్నాయి. అంతేకాకుండా రేషన్ డీలర్ తో పాటు అతడి కుటుంబస భ్యుల పేర అంత్యోదయ కార్డులను తీసుకొని లబ్ధిపొం దుతున్నాడని గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. ఏదేమైనా ఈ విషయంపై సంబం ధిత అధికారులు ఎలాంటి ఒత్తిళ్లకు తలొగ్గకుండా పూర్తిస్థాయిలో విచారణ జరిపి చర్యలు తీసు కోవాలని కోరుతున్నారు.

రక్తదానం చేసి ప్రాణదాతలు కావాలి

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 12 : ఆపదలో ఉన్నవారికి సకాలంలో రక్తం అందించడం ప్రాణదానంతో సమానమని, యువత రక్తదానం చేయాలని పీయూ పీజీ కళాశాల ప్రిన్సిపాల్ మధుసూదన్‌రెడ్డి అన్నారు. రెడ్‌క్రాస్, నేషనల్ యూత్ ప్రాజెక్టు ఆర్గనైజేషన్ సంయుక్తంగా భగ త్సింగ్, రాజ్‌గురు, సుఖ్‌దేవ్‌ల 94వ వర్ధంతిని పురస్కరించుకొని తల పెట్టిన అంతర్జాతీయ రక్తదాన శిబిరం బ్రోచర్‌ను బుధవారం పీయూ పీజీ కళాశాలలో ఆవిష్కరించారు. రెడ్‌క్రాస్ చైర్మన్ లయన్ నటరాజ్ మాట్లాడుతూ సంవేదన-2 ద్వారా లక్ష యాభై యూనిట్ల రక్త సేకరణ లక్ష్యంగా నిర్దేశించుకున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృష్ణయ్య, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు కుమారస్వామి, పర్వతాలు, యాదరాజ్, గాలెన్న, రవికుమార్, జ్ఞానేశ్వర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

పెండింగ్ బిల్లులు ఇవ్వరా?

- అప్పులు చేసి అభివృద్ధి పనులు చేపట్టాం
- అడిగితే జైల్లో పెడతారా?
- కాంగ్రెస్ సర్కారుపై మాజీ సర్పంచుల ఫైర్

ఊట్కూర్, మార్చి 12 : గ్రామ పంచాయతీల్లో పెండింగ్‌లో ఉన్న బిల్లులను ప్రభుత్వం ఏడాదిన్నర గడిచినా మంజూరు చేయకపోవడం శోచనీయమని తిప్రాస్‌పల్లి మాజీ సర్పంచ్ సుమంగళ అన్నారు. మాజీ సర్పంచుల సంఘం పిలుపుమేరకు అసెంబ్లీ ముట్టడికి వెళ్లేందుకు సిద్ధమైన సుమంగళను బుధవారం పోలీసులు హౌస్ అరెస్టు చేశారు. అనంతరం సుమంగళ మాట్లాడుతూ అభివృద్ధి పనులకు బిల్లులు రాక చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక ఇబ్బందులు పడు తున్నామన్నారు. ఒక్కో గ్రామపంచాయతీకి రూ.30లక్షల నుంచి రూ.కోటి వరకు ప్రభుత్వం బిల్లులు చెల్లించాల్సి ఉండగా, పట్టనట్లు మొండిగా వ్యవహరిస్తుందని ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసు నిర్బంధాలకు వెనక్కి తగ్గేది లేదని, పెండింగ్ బిల్లులు మంజూరీ అయ్యేంతవరకు పోరాడు తామని హెచ్చరించారు.

తిప్రాస్‌పల్లి మాజీ సర్పంచ్ సుమంగళను హౌస్ అరెస్ట్ చేస్తున్న పోలీసు

అరెస్టు చేసిన పోలీసులు..

మక్తల్, మార్చ్ 12 : పెండింగ్ బిల్లులు చెల్లించాలని అసెంబ్లీ ముట్టడికి వెళ్తున్న మాజీ సర్పంచులను పోలీసులు ముందస్తుగా బుధవారం అరెస్టు చేశారు. ఈ సందర్భంగా జోలా పురం మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ.. అభివృద్ధి కోసం లక్షలు అప్పులు చేయగా, బిల్లులు చెల్లించకుండా ప్రభుత్వం ఇబ్బందులకు గురిచేయడం సరికాదన్నారు. వెంటనే పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు.

మక్తల్ పోలీస్‌స్టేషన్‌లో మాజీ సర్పంచ్ ప్రతాప్‌రెడ్డి

గీత కార్మికులకు నిధులు కేటాయించాలి

ఊట్కూర్, మార్చి 12 : బడ్జెట్‌లో గీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించాలని తెలంగాణ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా కన్వీనర్ బిజ్వారం మహేశ్‌గౌడ్ డిమాండ్ చేశారు. బుధవారం మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. బడ్జెట్ సమావేశాల్లో గీత కార్మికులకు ప్రత్యేక నిధులు కేటాయించి ఆదుకోవాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి రక్షణ కవచం స్కీంను ప్రారంభించి 9నెలలు గడిచినా స్కీం పూర్తిగా అమలు కాలేదని, రెండు లక్షల మందికి పైగా ఇవ్వాల్సి ఉండగా, కేవలం 18వేల మందికి మాత్రమే ఇచ్చారన్నారు. 9నెలలైనా పూర్తిస్థాయిలో ఈ స్కీం అందించక పోవడంతో ప్రమాదాలకు గురవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తొమ్మిది నెలల్లో రాష్ట్రవ్యాప్తంగా 360 మంది చెట్టుపై నుంచి జారిపడగా, ఇందులో 43మంది మృతిచెందారని, వారికి ఎక్స్‌గ్రేషియా విడుదల చేయాలని డిమాండ్ చేశారు. సమావేశంలో గౌడ సంఘం నాయకులు సురేందర్‌గౌడ్, రవిగౌడ్, వెంకప్పగౌడ్, నారాయణ గౌడ్, నరసింహ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

రాయితీని సద్వినియోగం చేసుకోవాలి

- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

భూత్పూర్, మార్చి 12 : ప్రభుత్వం కల్పించిన ఎల్ఆర్ఎస్ 25శాతం రాయితీని సద్వినియోగం చేసుకోవాలని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ కోరారు. బుధవారం ఆయన ఆకస్మికంగా స్థానిక మున్సిపాలిటీని తనిఖీ చేశారు. ఎల్ఆర్ఎస్‌పై ప్రజలకు అవగాహన కల్పించాలని సూచించారు. ఈ నెల 31వతేదీలోగా రాయితీ వర్తిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో కమిషనర్ నూరుల్‌నజీబ్, ఆర్ఐ నర్సిం హులు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

జిజ్ఞాసతో పరిశోధనా పరిజ్ఞానం

- ఎన్టీఆర్ కళాశాల ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 12 : విద్యార్థుల్లో పరిశోధన పరిజ్ఞానాన్ని పెంపొందించడానికి జిజ్ఞాస-స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు దోహదపడుతుందని ఎన్టీఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ రాజేంద్రప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం జిల్లా కేంద్రంలోని ఎన్టీఆర్ కళాశాల ఆడిటోరియంలో జిజ్ఞాస-స్టూడెంట్ స్టడీ ప్రాజెక్టు-2025లో రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టు రూపకర్తలను అభినందించి ప్రశంసాపత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ ప్రతి రోజూ మనకు ఎదురయ్యే సమస్యలను పరిశోధనా కోణంలో చూడగలిగితే పరిష్కారాలు సులువూ లభిస్తాయని చెప్పారు. మన సంస్కృతిక, సంప్రదాయాలు, కళలు, ఆధ్యాత్మికత, ఆలయాలు వాటి ప్రాశస్త్యంపై సైతం పరిశోధనలతో భవిష్యత్ తరాలకు అందించవచ్చన్నారు. కళాశాల నుంచి మొత్తం 15ప్రాజెక్టులను రూపొందించగా, 7 ప్రాజెక్టులు రాష్ట్ర స్థాయి పోటీలకు అర్హత సాధించాయి. ఇంగ్లిష్, కామర్స్, సంస్కృతి, కెమిస్ట్రీ, మ్యాథమెటిక్స్, చరిత్ర, ఎకనామిక్స్, ఒక్కో సబ్జెక్టులో ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో నిలిచిన విజేతల తోపాటు వారిని పర్యవేక్షించిన అధ్యాపకులు, ప్రిన్సిపాళ్లకు పారితోషికాలు అందజేశారు. కార్యక్రమంలో అధ్యాపకులు కేశవర్ధన్‌గౌడ్, మద్దిలేటి, వాసంతి, బి.వెంకటయ్య, హరి బాబు, రవళి, ఉషాలక్ష్మి, జగదీశ్వరి, సుధాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్రస్థాయికి ఎంపికైన ప్రాజెక్టు రూపకర్తలు, విద్యార్థులతో ప్రిన్సిపాల్ రాజేంద్రప్రసాద్

సకలజనుల సర్వేలా కులగణన నిర్వహించాలి

మహబూబ్‌నగర్ అర్బన్, మార్చి 12 : కేసీఆర్ సర్కారులో సకలజనుల సర్వే ఎలా నిర్వహించారో కులగణన అదేవిధంగా నిర్వహించి బీసీ జనాభా లెక్క తేల్చాలని బీసీ ఐక్య వేదిక రాష్ట్ర చైర్మన్ వీజీఆర్ నారగోని, రాష్ట్ర అధ్యక్షుడు పాండుయాదవ్ డిమాండ్ చేశారు. బుధవారం మహేంద్ర సంఘం కమ్యూనిటీ భవనంలో నిర్వహించిన బీసీ జిల్లా ఐక్య మోక సమావేశానికి వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. బీసీలు రాజ్యాధికారమే లక్ష్యంగా పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. నేటితరం బీసీలు శాసకులన్న విషయాన్ని పాలకులు గుర్తించాలన్నారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో అన్ని రాజకీయ పార్టీలు బీసీలకు అత్యధిక స్థానాలు కేటాయించాలని, లేదంటే బీసీలే ఇండిపెండెంట్గా పోటీ చేస్తారని హెచ్చరించారు. గ్రామాల్లో సమావేశం నిర్వహించి బీసీల ఐక్యతను ప్రజలకు వివరించాలని సూచించారు. కార్యక్రమంలో మహిళా విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సంధ్యారాణి, విజయ్, మహేంద్ర, అరుణ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న వీజీఆర్ నారగోని

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, S.Shekar S/o S.Anjaneyulu, aged 37 years, Occ: Agriculture, R/o H.No.5-13, Jangamreddypally Village, Gandeed Mandal, Mahabubnagar Dist,. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనభా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనభా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of residential house plot No.35, extent 200 Sq. yards in 520/A, ward no.14,block no.10 situated within the limits of Christianpally H/o. Mahabubnagar Dist. **bounded by: East:** Plot no.34, **West:** 30ft road, **North:** 20ft road, **South:** Plot no.36.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

బహిరంగ ప్రకటన

ఇందుమూలముగా సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా, Jagapula Krushnaiah S/o Jagapula Chandrappa, aged 37 years, Occ: Business, R/o H.No.15-4BA0003, Bandameddipally Village, Mahabubnagar Municipality,. **Applicant / Borrower** నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 గారికి ఇట్టి ఆస్తిని తనభా (Mortgage) పెట్టి అప్పు తీసుకోవటానికి దరఖాస్తు చేసియున్నారు. ఇట్టి ఆస్తి విషయములో ఎవరికైనా ఎలాంటి హక్కు గాని, ఆక్షేపణలు గాని ఉన్న యెడల ఈ క్రింది అడ్రస్సుకు (3) రోజుల లోపల తెలియ జేయగలరు. లేని పక్షంలో ఇట్టి ఆస్తిపై ఎలాంటి అభ్యంతరములు లేవని భావించి నా క్లయింట్ అయిన శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్, మహబూబ్‌నగర్ బ్రాంచ్-1 వారు షెడ్యూల్డ్ ఆస్తిని తనభా పెట్టుకొని అప్పును మంజూరు చేయుదురు. తరువాత వచ్చిన ఆక్షేపణలు చెల్లనేరవు.

SCHEDULE OF THE PROPERTY:

All that the part & parcel of Newly Constructed residential House plot No.3,extent 234.66 Sq.yards (196.20 Sq.mts) in Sy.No. 236/A/E, 239/A/Vu, 236/Vu,and 239/A/E, situated within the limits of Tatikonda Village of Bhoothpur Mandal, Mahabubnagar Dist. **bounded by: East:** 50ft road, **West:** Plot No.4, **North:** Plot No.2, **South:** Others Land.

K. CHANDRA MOULI, B.Com., LLB
Advocate, New Gunj, Hanuman Nagar, Mahabubnagar. Cell: 9440330760

పీయూ అకాడమిక్ కోఆర్డినేటర్‌గా సిద్ధరామగౌడ్

మహ బూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 12 : పాలమూరు యూనివర్సిటీ అకాడమిక్ కోఆర్డినేటర్‌గా సిద్ధరామ గౌడ్ అకాడమిక్ సెల్ సమన్వయకర్తగా సుజాతను నియమిస్తూ పీయూ వైస్‌చాన్స్‌లర్ జీఎన్ శ్రీనివాస్ ఉత్తర్వులు జారీ చేశారు. బుధవారం నియామక పత్రాలు అందజేశారు. ఇంటిగ్రేటెడ్ కెమిస్ట్రీ విభాగంలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న సిద్ధరామగౌడ్, ఫార్మసీ కళాశాల అధ్యాపకురాలు సుజాతను రిజిస్ట్రార్ ఆచార్య చెన్నప్ప, సంచాలకులు చంద్రకిరణ్, సంయుక్త సంచాలకులు విజయలక్ష్మి అభినందించారు.

శివనామస్మరణతో మార్మోగిన కందూరు

మూసాపేట(అడ్డుకుల), మార్చి 12 : దక్షిణకాశిగా పేరుగాంచిన కందూరు రామలింగేశ్వరస్వామి ఆలయం బుధవారం శివనామస్మరణతో మార్మోగింది. కందూరు రామలింగేశ్వరస్వామి బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఆది దంప తులు శివపార్వతీ దేవి వివాహ మహోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది. ఎమ్మెల్యే మధుసూదన్‌రెడ్డి దంప తులు పూజలు చేశారు. అనంతరం అలయ ప్రాంగణంలో తాగునీటి కూలాయిలు, సీసీ రోడ్లను ఎమ్మెల్యే ప్రారంభించారు.

కల్యాణం నిర్వహిస్తున్న అర్చకులు

ఆరు ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

దేవరకద్ర, మార్చి 12 : అక్రమంగా తరలిస్తున్న ఆరు ఇసుక ట్రాక్టర్లను పట్టుకున్నట్లు ఎస్సై నాగన్న తెలిపారు. గూరకొండ, నార్లోనికుంట వాగు నుంచి అక్రమంగా ఇసుకను దేవరకద్రకు తరలిస్తుండగా బుధవారం పట్టుకొని కేసు నమోదు చేసినట్లు తెలిపారు.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా (భారత ప్రభుత్వ రంగ సంస్థ)
రాజేంద్రనగర్ బ్రాంచి, (sol id: 14311) మహబూబ్‌నగర్ రీజియన్,
ఫోన్: 7057504994, ఇమెయిల్: ubin0814318@unionbankofindia.bank

Ref: 14311/SARFAESIA/Sale Notice/10799749-4/2024-25, తేది: 12.03.2025

అమ్మకం గురించి తెలియజేస్తూ రుణగ్రహీతకు నోటీసు (30 రోజుల నోటీసు)
సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్ 2002లోని రూల్ 6(2)/8(6)

దిగువ వారికి: రుణగ్రహీత(లు)/ దరఖాస్తుదారు: శ్రీమతి కోరుబొత్తుల అన్నపూర్ణ, చిరునామా: ఫ్లాట్ నెం.202, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.20 & 22, సర్వే నెం.102/6ఎ, కెకె అపార్ట్‌మెంట్స్, ధనలక్ష్మి కాలనీ, క్రిష్టియన్‌పల్లి, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001. మొబైల్ నెం.9390257759.

గ్యారంటార్ : శ్రీమతి జె మేరి మనోరంజని భర్త కె.సూర్య ప్రకాష్, చిరునామా: ఇం.నెం.6-24/9/6, శ్రీనివాస కాలనీ, మహబూబ్‌నగర్, మహబూబ్‌నగర్ జిల్లా, తెలంగాణ రాష్ట్రం-509001. మొబైల్ నెం.7702156530.

సర్/మేడమ్,

విషయము: సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002 క్రింద బ్యాంక్‌కు బకాయిపడిన మొత్తము రాబట్టుకొనుటకు శ్రీమతి కోరుబొత్తుల అన్నపూర్ణకు చెందిన ఆస్తి యొక్క విక్రయం.

యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, 1431- రాజేంద్రనగర్ (గతంలో ఆంధ్రాబ్యాంక్), సెక్యూర్డ్ క్రెడిటార్ ఇందులో నిర్దిష్టపరచిన సమయంలోగా బకాయిలు చెల్లించవలసిందిగా మిమ్మల్ని కోరుతూ సెక్యూరిటైజేషన్ అండ్ రీకన్‌స్ట్రక్షన్ ఆఫ్ ఫైనాన్షియల్ అస్సెట్స్ అండ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ ఆఫ్ సెక్యూరిటీ ఇంటరెస్ట్ యాక్ట్, 2002లోని సెక్షన్ 13(2) క్రింద **16-11-2024** తేదీగల డిమాండ్ నోటీసు జారీ చేశారు. నిర్దిష్ట కాల వ్యవధిలోగా సదరు నోటీసును పాటించుటలో మీరు విఫలమైనందున అధీకృత అధికారి **23-01-2025న** సెక్యూరిటీ ఇంటరెస్ట్ (ఎన్‌ఫోర్స్‌మెంట్) రూల్స్, 2002లోని రూల్ 8తో చదువబడే చట్టంలోని సెక్షన్ 13(4) క్రింద సెక్యూర్డ్ ఆస్తులను స్వాధీనం చేసుకున్నారు. సెక్యూర్డ్ ఆస్తిని స్వాధీనం చేసుకున్న తర్వాత కూడా బ్యాంక్‌కు మీరు బకాయి మొత్తం చెల్లించలేదు. అందువల్ల ఆన్‌లైన్ విధానం ద్వారా ఈ నోటీసు స్వీకరణ తేదీ నుండి 30 రోజుల తర్వాత బహిరంగ ఇ-వేలం నిర్వహించడం ద్వారా దిగువ తెలిపిన ఆస్తి విక్రయించుట తప్పనిసరి అయినది. ఆస్తి రిజర్వు ధరతో సహా ఇ-వేలం తేదీ మరియు సమయం మరియు ఇ-వేలం నిర్వహించబడే సర్వీస్ ప్రొవైడర్ వివరాలు మీకు విడిగా తెలియజేయబడతాయి. అందువల్ల అమ్మకం ప్రకటన ప్రచురణ తేదీలోగా బ్యాంక్ ద్వారా భరించబడిన తదనంతర వడ్డీ, వ్యయాలు, ఛార్జీలు మరియు ఖర్చులతో సహా బ్యాంక్‌కు బకాయి మొత్తం మీరు చెల్లించినట్లయితే ఆస్తి అమ్మకం కొరకు ఏ విధమైన తదుపరి చర్య తీసుకోబడదు మరియు చట్టంలోని సెక్షన్ 13 (8)లో తెలిపిన ప్రకారం మీ ఆస్తిని మీరు విడిపించుకోవచ్చును.

ఆస్తి షెడ్యూల్

శ్రీమతి కోరుబొత్తుల అన్నపూర్ణకు చెందిన, తెలంగాణ-509001, మహబూబ్‌నగర్ టౌన్ మరియు జిల్లా, క్రిష్టియన్ పల్లి, ధనలక్ష్మి కాలనీలో ప్లాట్ నెం.20 మరియు 22, సర్వే నెం.102/6ఎలో కెకె అపార్ట్‌మెంట్స్, 30 చ.గజాలు అవిభాజ్య వాటా మరియు 925 చ.అడుగులు విస్తీర్ణం, మొదటి అంతస్తు, ప్లాట్ నెం.202 యావత్తు, సరిహద్దులు: తూర్పు: 7 అడుగుల వెడల్పు కారిడార్ మరియు మెట్లు, పడమర: ఖాళీ, ఉత్తరం: ప్లాట్ నెం.201, దక్షిణం: ఖాళీ.

ప్రదేశం: మహబూబ్‌నగర్, తేది: 12-03-2025.
చీఫ్ మేనేజర్ & అధీకృత అధికారి, రాజేంద్రనగర్ బ్రాంచి (Sol id:14311), యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా

క్రీడాకారిణికి సన్మానం

నారాయణపేట, మార్చి 12 : పట్టణంలోని స్ఫూర్తి డిగ్రీ కళాశాలలో బీకాం ద్వితీయ సంవత్సరం చదువుతున్న గాయత్రి నల్గొండలో జరిగిన జాతీయస్థాయి షూట్‌బాల్ పోటీల్లో ద్వితీయ స్థానం, 20 కిలోమీటర్ల మౌంటేన్ సైక్లింగ్ పోటీల్లో నాల్గవ స్థానం సాధించింది. ఇందుకు గానూ బుధవారం కళాశాలలో ప్రిన్సిపాల్ పద్మ, యాజమాన్య సభ్యులు, అధ్యాపక బృందం క్రీడాకారిణిని సన్మానించి మెమెంటో, జ్ఞాపిక అందజేశారు.

ఏకాగ్రతతో చదవాలి

దేవరకద్ర, మార్చి 12 : విద్యార్థులు ఏకాగ్రతతో చదవాలని ఎస్సై నాగన్న అన్నారు. బుధవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలికల ఉన్నత పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు. విద్యార్థి దశ ఎంతో కీలకమైనదని, చెడు అలవాట్లకు దూరంగా ఉండాలన్నారు. కార్యక్రమంలో హెచ్ఎం నాగేంద్రమ్మ, శిక్షణ ఎస్సై కృష్ణాజీ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

సామాజిక సేవ ఎంతో ముఖ్యం

జడ్చర్ల టౌన్, మార్చి 12 : ప్రతి విద్యార్థి చదువుతో పాటు సామాజిక సేవా కార్యక్రమాలు అలవాటు చేసుకోవాలని జడ్చర్ల ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ సుకన్య అన్నారు. జడ్చర్లలోని డాక్టర్ బీఆర్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఎన్ఎస్ఎస్ యూనిట్-3 ఆధ్వర్యంలో బుధవారం వేసవి శిబిరాన్ని ప్రారంభించారు. 50 మంది ఎన్ఎస్ఎస్ విద్యార్థులు ఈనెల 18వ తేదీ వరకు బొటానికల్ గార్డెన్‌లో ఔషధ మొక్కల నర్సరీ, చెత్త చౌరంతో కంపోస్ట్ తయారీ, మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టనున్నారు. సేవా కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు. కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారి సదాశివయ్య, వైస్ ప్రిన్సిపాల్ నర్మద, విద్యార్థులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

నవాబ్‌పేట, మార్చి 12 : సైబర్ నేరాలపై విద్యార్థులు, వారి తల్లిదండ్రులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై విక్రమ్ సూచించారు. మండలంలోని మల్లారెడ్డిపల్లి ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో సైబర్ నేరాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్సై మాట్లాడుతూ.. అపరిచిత నెంబర్ల నుంచి ఫోన్ వస్తే స్పందించవద్దని తెలిపారు. లోన్లు ఇస్తామని, క్యూఆర్ కోడ్ పంపించి స్కాన్ చేయాలని చెబితే పంపవద్దని పేర్కొన్నారు. గంజాయి, డ్రగ్స్, మద్యానికి విద్యార్థులు దూరంగా ఉండాలన్నారు. అనంతరం ఆట పాటల ద్వారా పోలీస్ కళాజాత బృందం సభ్యులు సైబర్ నేరాలపై అవగాహన కల్పించారు.

రోడ్డు భద్రతా నియమాలు పాటించాలి

నారాయణపేట, మార్చి 12 : ప్రజలు రోడ్డు భద్రతా నియమాలు పాటించాలని ట్రాఫిక్ హెడ్ కానిస్టేబుల్ బాలరాజు సూచించారు. బుధవారం పట్టణంలోని వీరసావర్కర్ చౌరస్తా వద్ద ప్రజలు, వాహనదారులకు రోడ్డు భద్రతా నియమాలపై అవగాహన కల్పించారు. వాహనదారులు మద్యం తాగి వాహనాలు నడపరాదని, డ్రంక్ అండ్ డ్రైవ్ తనిఖీల్లో పట్టుబడితే జరిమానాతోపాటు జైలుశిక్ష విధించడం జరుగుతుందన్నారు. ప్రజలు సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని, సైబర్ నేరాలకు గురైతే 1930కు కాల్ చేసి సమాచారం ఇవ్వాలన్నారు. కార్యక్రమంలో ట్రాఫిక్ పోలీసులు ఇమ్మానియేల్, మోహన్‌లాల్ పాల్గొన్నారు.

బాలలను పనిలో పెట్టుకుంటే చర్యలు

మక్తల్, మార్చి 12 : బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు తప్పవని చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్‌మెంట్ లీగల్ ఆఫీసర్ కవిత అన్నారు. బుధవారం మక్తల్ బీసీ గురుకుల బాలికల పాఠశాల, కళాశాలలో బాలకార్మికుల వ్యవస్థపై విద్యార్థినులకు అవగాహన కల్పించారు. బాలలను పనిలో పెట్టుకుంటే చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు.

మాదిగల ద్రోహి రేవంత్

- ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు కార్తీక్

మహబూబ్‌నగర్ కలెక్టరేట్, మార్చి 12 : మాదిగల ద్రోహి సీఎం రేవంత్‌రెడ్డి సర్కారని ఎంఎస్ఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు సందె కార్తీక్ మాదిగ అన్నారు. బుధవారం పాలమూరు యూనివర్సిటీ ఎదుట ఎంఎస్ఎఫ్ ఆధ్వర్యంలో చేపట్టిన చేపట్టిన రిలే నిరాహార దీక్ష శిబిరంలో ఆయన మాట్లాడారు. మందకృష్ణ మాదిగ నాయకత్వంలో మూడు దశాబ్దాల పోరాటంతో సాధించిన ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణను మాదిగ జాతి నోటికాడి ముద్దను రేవంత్ సర్కార్ దూరం చేస్తోందని మండిపడ్డారు. అందరికంటే ముందే తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తామని నిండు అసెంబ్లీలో మాట ఇచ్చిన రేవంత్‌రెడ్డి నేడు మాదిగ జాతికి ద్రోహం చేస్తూ కొందరి కుట్రలకు, వత్తిళ్లకు లొంగి వర్గీకరణ లేకుండా ఫలితాలను ప్రకటిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. నిరవధిక రిలే నిరాహార దీక్షకు రెండో రోజు అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది ఉద్యోగుల సంఘాల నాయకులు మద్దతు తెలిపారు. కార్యక్రమాల్లో ఎంఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షుడు కమలాకర్‌మాదిగ, యూనివర్సిటీ అధ్యక్షుడు మీసాల గణేశ్ మాదిగ, జిల్లా కమిటీ సభ్యులు నాగేందర్, విద్యార్థులు చంద్రిక, మమత, ప్రవల్ల